# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in   ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి : 02   సంచిక : 201   మంగళవారం 31 - 03 - 2026   పేజిలు : 8   వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు


98497 07349



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## పీ - 4 జీరో పావర్టీ
# పేదవాడికి పండగే..

**తిరుపతి, మార్చి 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మనం మనుషుల కోసం ఖర్చు చేస్తే ఆ భగవంతుడు మనకు మరింత ఇస్తారని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కూడా గొప్ప వ్యక్తి అని.. అలాంటి వారిని నేటి తరంలో గుర్తించి వారికి తోడ్పాటునందిస్తే.. భవిష్యత్తులో ఎంతో తృప్తి కలుగుతుందన్నారు. సోమవారం తిరుపతిలోని మహిళా యూనివర్సిటీలో పీ4 తొలి వార్షికోత్సవంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బంగారు కుటుంబం, మార్గదర్శులతో ఆయన మాట్లాడారు. పూజ చేసేటప్పుడు మార్గదర్శి బాగుండాలని బంగారు కుటుంబం కోరుకోవాలన్నారు.బంగారు కుటుంబం కూడా మార్గదర్శి కావాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆకాంక్షించారు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఎదిగిన వారు.. వారి కుటుంబానికే పరిమితం కాకుండా గివ్ బ్యాక్ టూ సొసైటీ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ప్రజలకు సూచించారు సీఎం. అలాంటి సామాజిక బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. సమాజమే మన కుటుంబమని పేర్కొన్నారు. అందరూ బాగుంటేనే మనమూ బాగుంటామని తెలిపారు. చాలామంది వద్ద డబ్బు ఉంటుందని.. దానిని అర్థవంతంగా ఖర్చు చేయాలన్నారు. షార్ట్ టర్మ్, మిడ్ టర్మ్, లాంగ్ టర్మ్ గోల్స్ పెట్టుకుని పీ4 మార్గదర్శి పని చేయాలన్నారు. బంగారు కుటుంబాల వద్దకు మీరే మార్గదర్శులే వెళ్లాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. 2025లో ఉగాది రోజున పీ4ను ప్రారంభించా మని ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. లక్షలాది మంది బంగారు కుటుంబాల జీవితాలకు తోడ్పాటునందించిన మార్గదర్శులకు ఈ సంద ర్భంగా పాదాభి వందనం చేస్తున్నట్లు చెప్పారు. పీ4 కార్యక్రమం ఇచ్చినంత తృప్తి మరే ఇతర కార్యక్రమమూ ఇవ్వలేదని సీఎం తెలిపారు. ఎన్నో పథకాలు, పింఛన్లు ఇచ్చినా సమాజంలో పేదరికం పోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, చైనాలలో సైతం ఆర్థిక అసమానతలు ఉన్నాయని గుర్తు చేశారు. పీ4 భవిష్యత్తులో పేదరికంలేని సమాజానికి, ఆర్థిక అసమానతలులేని స్వర్ణాంధ్ర 2047 నిజం చేస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. గతంలో ప్రారంభించిన జన్మభూమి ఒక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమమని గుర్తు చేసుకున్నారు.

పీ4 ఒకసారి ఆర్థిక సాయంచేసి వదిలేసే కార్యక్రమం కాదని సీఎం చంద్రబాబు వివరించారు. ఇదో ఉద్యమం, విప్లవమంటూ అభివర్ణించారు. ఈ సందర్భంగా చంద్రబాబును తమ యానాది కాలనీకి రావాలంటూ ఓ స్థానిక మహిళ ఆహ్వానించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఆ కాలనీకి వస్తానంటూ ఆమెకు హామీ ఇచ్చారు. వెబ్‌సైట్‌లో బంగారు కుటుంబాన్ని ఎంపిక చేసుకుని మార్గదర్శి తోడ్పడాలని సూచించారు.


ప్రత్యేక అవార్డు ఇచ్చి సమాజంలో మార్గదర్శుల గౌరవం పెరిగేలా చేస్తామని ప్రపంచంలోని తెలుగు వారికి సూచించారు. ఇలాంటి ఉదాత్తమైన పనుల్లో వచ్చే గుర్తింపునకు సాటి లేదన్నారు. జిల్లా.. జిల్లా, నియోజకవర్గం.. నియోజకవర్గం పోటీపడి బంగారు కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. ఇది ప్రపంచానికే ఆదర్శం కావాలని ఈ సందర్భంగా కోరారు సీఎం.



## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు

**ఇంటర్నెట్ డెస్క్:** తమతో ఇరాన్ త్వరగా డీల్ కుదుర్చుకోకపోతే అక్కడి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను, ఖర్గ్ ద్వీపాన్ని నామరూపాలు లేకుండా చేస్తామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం హెచ్చరించారు. చర్చల్లో కొంత పురోగతి ఉన్నప్పటికీ త్వరగా ఒప్పందం కుదరాలని తేల్చి చెప్పారు. తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ హెచ్చరిక చేశారు. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ వెంటనే తెరవకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.ఇరాన్ కొత్త పాలకులతో అమెరికా చర్చలు జరుపుతోంది. ఇరాన్‌లో మిలిటరీ ఆపరేషన్ ముగింపు దిశగా ప్రయత్నాలు చేస్తున్నాము. ఇప్పటికే చాలా పురోగతి కనిపించింది. అయితే, ఏదైనా కారణంగా త్వరగా డీల్ కుదరకపోతే, హోర్ముజ్‌ను ఇరాన్ తక్షణం తెరవకపోతే అక్కడి విద్యుత్ కేంద్రాలు, చమురు కేంద్రాలు అన్నిటినీ పేల్చేసి మరీ గుడ్ బై చెబుతాము. ఖర్గ్ ద్వీపాన్ని కూడా నామరూపాలు లేకుండా చేస్తాము. ఇప్పటివరకూ మేము సంయమనం పాటిస్తూ వాటి జోలికి వెళ్లలేదు' అని ట్రంప్ పోస్టు పెట్టారు. అమెరికా సైనికులు, ఇతరులను ఇబ్బంది పెట్టిన ఇరాన్ మునుపటి పాలకులపై ప్రతీకారంగా ఇదంతా చేస్తామని అన్నారు.యూఎస్‌తో ఎలాంటి చర్చలు జరపట్లేదని ఇరాన్ తాజాగా మరోసారి స్పష్టం చేసింది. కానీ, పాక్ ద్వారా సందేశాల్ని ఇరాన్ పంపించినట్లు అక్కడి ప్రభుత్వ మీడియాలో ఓ కథనం వెలువడింది. అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదించిన 15 పాయింట్ల ప్లాన్‌కు ప్రతిస్పందనగా ఇరాన్ తమ సందేశాన్ని పంపించిందని పేర్కొంది. 'యూఎస్‌తో నేరుగా ఎలాంటి చర్చలు లేవు. మధ్యవర్తుల ద్వారా ఆచరణ సాధ్యం కాని డిమాండ్స్ మాత్రమే మాకు వస్తున్నాయి. పాక్ వేదికలతో మాకేమీ సంబంధం లేదు. మేము ఆ చర్చల్లో పాల్గొనలేదు. యుద్ధం ముగించాలని ఇరుగుపొరుగు దేశాలు పిలుపునివ్వడాన్ని స్వాగతిస్తున్నాము. కానీ యుద్ధాన్ని అసలు ప్రారంభించింది ఎవరో మర్చిపోకూడదు' అని ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇక సోమవారం కూడా అమెరికా, ఇజ్రాయెల్‌లు ఇరాన్‌పై దాడులు కొనసాగించాయి. ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై దాడులు చేసింది. కువైట్‌లోని నీటి, విద్యుత్ ప్లాంట్‌పై దాడి చేసింది.

## అస్సాం కార్యకర్తలకు మోదీ దిశానిర్దేశం



**న్యూఢిల్లీ, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి పెట్టాలని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ కార్యకర్తలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నమో యాప్ ద్వారా 'మేరా బూత్ సబ్‌సే మజబూత్ సంవాద్' ప్రోగ్రాంలో ప్రధాని సోమవారంనాడు పాల్గొన్నారు. అస్సాంలో బీజేపీ-ఎన్డీయే మూడోసారి ఘనవిజయం సాధించేందుకు కార్యకర్తలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కూటమికి రాష్ట్రంలో సంపూర్ణ మద్దతు ఉందని, కార్యకర్తల ఫీడ్‌బ్యాక్‌తో ప్రచారం మరింత పటిష్ఠమవుతుందని అన్నారు.

**సుస్థిర ప్రగతి అవసరం**

బీజేపీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా అస్థిరత ఉండేదని ప్రధాని అన్నారు. గత శతాబ్ద కాలంలో అనేక రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లు కాంగ్రెస్ హయాంలో పాలనను గుర్తించుకోవాలన్నారు. చిన్న పొరపాటు జరిగినా అస్సాం మళ్లీ వెనక బాటపడుతుందని, నిలకడైన అభివృద్ధికి శాంతి, సుస్థిరత అనివార్యమని చెప్పారు.

**ఏఐ జనరేటెడ్ వీడియోలతో అప్రమత్తం**

ఎన్నికల సమయంలో ఏఐ జనరేటెడ్ నకిలీ వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు ప్రధాని సూచించారు. తప్పుడు సమాచారం వల్ల ప్రజాస్వామ్య ప్రక్రియకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. తిరుగుబాటు సంస్థలు, విద్యార్థి సంఘాలతో సురక్షితమైన ఒప్పందాలు చేసుకోవడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దాంతో ఈ ప్రాంతంలో సుదీర్ఘకాలం అశాంతి కొనసాగిందని తెలిపారు.

అస్సాం ఎన్నికలు - 2026 కాగా, నియోజకవర్గాల పునర్విభజన తరువాత అస్సాంలో ఎన్నికలు జరగడం ఇదే మొదటిసారి. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి. ప్రస్తుత అసెంబ్లీలో అధికార బీజేపీకి 64 మంది సభ్యుల బలం ఉంది. దాని భాగస్వామపక్షమైన ఏజీపీకి 9 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. యూపీపీఎల్‌కు 7, బీపీఎఫ్‌కు ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు. విపక్షంలో కాంగ్రెస్‌కు 26 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, ఏఐయూడీఎఫ్‌కు 15 మంది, సీపీఎంకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యే కూడా సభలో ఉన్నారు.

## అప్‌డేట్ కావడంలో పార్టీ విఫలమైంది:
### ఏవోబీ కమిటీ సభ్యుడు నారాయణరావు




**అమరావతి, మార్చి 30 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏవోబీ (ఆంధ్రా-ఒడిశా బార్డర్) రాష్ట్ర కమిటీలో కీలక నేతగా ఉన్న చెల్లూరు నారాయణరావు అలియాస్ సోమన్న తన అనుచరులతో కలిసి సోమవారం ఏపీ పోలీసుల ముందు లొంగిపోయారు. మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా అడవి బాట వీడి.. అభివృద్ధి పథంలోకి నడవాలని నిర్ణయించుకున్నట్లు నారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా ఉదమ్యం పరిస్థితి, పార్టీ వైఫల్యాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.చెల్లూరు నారాయణరావు మాట్లాడుతూ..'నేను మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లినప్పటికీ.. ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలను చేరుకుంటున్నాయి. గతంలో ప్రణాళిక ప్రకారం ఉద్యమం ముందుకు వెళ్లేది. మారినటువంటి పరిస్థితుల్ని పార్టీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావడంలో విఫలమవుతోంది.

## ప్రతి ధాన్యం గింజనూ కొంటాం:
## మంత్రి నాదెండ్ల మనోహర్



**నెల్లూరు,మార్చి 30 క్రైమ్ కౌంటర్ న్యూ స్):** నెల్లూరు జిల్లా సాగు చాలా ప్రత్యేకమైనదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 40 నుంచి 60 రోజులు ఆలస్యంగా దిగుబడి వచ్చే ప్రాంతమిది అని చెప్పుకొచ్చారు. ఈ రోజు (సోమవారం) ఉదయం కోవూరు మండలం ఇనమడుగులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లా నుంచి ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని, రైతులను నిలువునా ముంచేశారని ఆయన ఆరోపించారు




## క్రోసూరు మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించిన స్థానిక శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్....



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** పల్నాడు జిల్లా...పెదకూరపాడు నియోజకవర్గం...నియోజకవర్గం లో మొత్తం 18576 బంగారు కుటుంబాలు గుర్తింపు..292 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చి తమ సహకారాలు అందించటానికి ముందుకు రావటం అభినందించవలిసిన విషయమన్నరు... బంగారు కుటుంబాలను దత్తతు తీసుకోవడానికి ముందుకు వచ్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే.. అనంతరం వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామంలో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్న భాష్యం ప్రవీణ్..

## అటు నియోజకవర్గాల పునర్విభజన..

**ఇటు 33శాతం మహిళా రిజర్వేషన్**
**ఏపీ నుంచి చట్టసభల్లో భారీగా**
**పెరగనున్న అతివల ప్రాతినిధ్యం**
**ప్రస్తుతం ఎమ్మెల్యేలు, ఎంపీల్లో వారు 12్న**
**పునర్విభజన, కోటాతో 87 అసెంబ్లీ**
**స్థానాలు వారికే.. 13 లోక్‌సభ సీట్లు కూడా..**
**వారసురాళ్లపై దృష్టి పెట్టిన నేతలు**
**ఇళ్లలో ఏకంగా రాజకీయ శిక్షణకు శ్రీకారం**



**మార్చి 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చట్టసభల్లో మహిళల సంఖ్య భారీగా పెరగనుంది. వారి గళం కూడా మరింత బలంగా వినిపించనుంది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతోపాటు మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లును కూడా పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే ఆమోదింపజేయాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉండడంతో.. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగబోతోంది. పునర్విభజనతో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్థానాలు ఇప్పుడున్న 175 నుంచి 263కి పెరుగనున్నాయి. వీటిలో మూడో వంతు అంటే.. ఏకంగా 87 సీట్లు మహిళకే వెళ్తాయి. దీంతో రాజకీయ ముఖచిత్రమే మారిపోనుంది. ఉద్దండులైన ఎందరో నేతలు తమ స్థానాల్లో తమ భార్యలనో.. కుమార్తెలనో.. కోడళ్లనో బరిలోకి దింపాల్సి రావచ్చు. మారనున్న రాజకీయ సమీకరణలను అంచనా వేసుకుంటూ చాలా మంది నేతలు ఇప్పటి నుంచే తమ ఇంట్లోని ఆడవాళ్లకు రాజకీయ శిక్షణను కూడా ప్రారంభించేశారు.

సీనియర్లకు కష్టకాలమే..!

ఇటీవల పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కుమార్తె వివాహానికి హాజరైన మంత్రి లోకేశ్.. 'మహిళా రిజర్వేషన్ వస్తోంది.. ఎన్నికలకు సిద్ధంగా ఉండు' అంటూ ఆమెనుద్దేశించి అన్నారు. ఈ వ్యా ఖ్యలు సరదాగా చేసినా భవిష్యత్తుకు అద్దం పడుతున్నాయి. 2024 ఎన్నికల్లో చాలా మంది యువతకు టీడీపీ పెద్దపీట వేసింది. రిజర్వేషన్‌తో మహిళల్లో యువతరం రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు సీనియర్లు తమ తర్వాతి తరాన్ని తెరపైకి తెచ్చేందుకు ఇప్పటి నుంచే సంసిద్ధమవుతున్నారు.

ఏయే స్థానాలపై ప్రభావం..

మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలను వారికి రిజర్వు చేసే పక్షంలో.. ప్రస్తుతం సుమారు 60 స్థానాల్లో వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీంతో ఇవి గానీ లేదా వీటిని విభజించి కొత్తగా ఏర్పాటు చేసే అసెంబ్లీ స్థానాలు గానీ మహిళలకు రిజర్వు అయ్యే అవకాశాలు ఉన్నాయి.

కోస్తాలో..

మహిళా రిజర్వేషన్‌తో నేతలు ఎక్కువగా ఇబ్బంది పడే ప్రాంతం కోస్తా. ఇక్కడ సుమారు 22 స్థానాల్లో మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువ. వాటిలో రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ స్థానాల నుంచి ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఆదిరెడ్డి శ్రీనివాస్ సతీమణి భవాని ఎమ్మెల్యేగా గెలుపొందగా.. 2024లో ఆదిరెడ్డి శ్రీనివాస్ తనకే సీటు తెచ్చుకున్నారు. అయితే 2029లో పరిస్థితి తారుమారయ్యే అవకాశం ఉంది. ఈ స్థా నం మహిళలకు రిజర్వ్ అయితే మళ్లీ భవాని తెరపైకి రావలసిందే. ఇక సీనియర్ నేత బుచ్చయ్య చౌదరి తన కుమార్తెను రంగంలోకి దించుతారన్న ప్రచారం ఉంది. విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్.. గన్నవరం, మైలవరం.. గుంటూరు పశ్చిమ, తూర్పు, తెనాలి, మాచర్ల, వినుకొండ.. ఒంగోలు.. నెల్లూరు రూరల్, కావలి, గూడూరు.. చింతలపూడి, భీమవ రం, పోలవరం.. కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, కొత్తపేట నియోజకవర్గాలు కూడా మహిళల కోటాలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గం నుంచి కురుగొండ్ల రామకృష్ణ కుమార్తెకు అవకాశం కల్పించాలని ప్రయత్నించినా ఆయన ససేమిరా అన్నారు. అలాగే దెందులూరు నుంచి చింతమనేని ప్రభాకర్ వారసులకు 3లో

## గంగారావుకు సౌమిత్ కు అవార్డులు అందించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** సోమవారం క్రోసూరు మార్కెట్ యార్డ్ లో జరిగిన జూ4 జీరో పావర్టీ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు సోషల్ యాక్టివిస్టు గుంజ గంగారావు, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సౌమిత్ చౌదరి కు నియోజకవర్గంలోని పేద వర్గాలను ఆర్థికంగా ఆదుకున్న వ్యక్తులుగా ప్రత్యేక అవార్డులను అందజేశారు ఎమ్మెల్యే పథకం సాధారణ పథకం కాదని పేదల బ్రతుకులు మార్చే పథకం పై గ్రామ గ్రామాన అవగాన కల్పించాలన్న ఎమ్మెల్యే అన్నారు. పేదరికాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు విజనరీతో తెచ్చిన పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్న ఎమ్మెల్యే. మార్గదర్శులు పేద కుటుంబాలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి కృషి చేయాలనే ఉద్దేశంతో జూ4 విధానాన్ని అమలు చేస్తున్నారన్న ఎమ్మెల్యే పథకం ద్వారా 2047 నాటికి రాష్ట్రంలో ఒక్క పేద కుటుంబం కూడా ఉండకూడదు అనే కూటమి ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మండల పార్టీ అధ్యక్షులు మరియు 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఎటుకూరి రత్నకుమార్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో జీవించాలి డి.ఎస్.పి హనుమంతురావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ప్రజలు గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో జీవించాలని, ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని, గొడవలకు పోరాదని , యువత చెడు మార్గాలలో నడవవద్దని నీతి వాక్యాలు బోధించారు సత్తెనపల్లి డి.ఎస్.పి మేదరమెట్ల హనుమంతురావు. సోమవారం పెదకూరపాడు గ్రామంలో డిఎస్పి ఆధ్వర్యంలో 90 మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు . పత్రం లేని అనధికార వాహనాలను అలానే మరణాయుధాలను గుర్తించారు. మత్తు పదార్థాలు డ్రగ్స్ ఏమైనా ఎవరైనా వాడుతున్నట్లయితే కఠినమైన చర్యలు తీసుకొని కేసులు కడతామని తెలియజేశారు. వాహనదారులు కచ్చితంగా హెల్మెట్లు ధరించాలని తద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని హితువు పలికారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. రాబోయే ఎలక్షన్ల దృష్ట్యా ప్రజలు గొడవలు కి వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సిఐలు ఎస్ఐలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తగా చైతన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** అంగరంగ వైభవంగా చైతన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం. హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద్ బాబు, కన్నా లక్ష్మీనారాయణ . అతిథులకు స్వాగతం పలికి శాలువల తో సత్కరించిన డాక్టర్ చింతా కృష్ణ చైతన్య, డాక్టర్ పచ్చవ గిరిబాబు. స్థానిక పట్టణంలో మల్లమ్మ సెంటరు లో అంగరంగ వైభవంగా చైతన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతనంగా అతిరథ మహారథులచే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దర్శి నియోజకవర్గ గొట్టిపాటి లక్ష్మీ కుటుంబ సభ్యులు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ పాల్గొన్న అతిధులకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించిన డాక్టర్ చింతా కృష్ణ చైతన్య, డాక్టర్ పచ్చవ గిరిబాబు. అతిధులు మాట్లాడుతు పేదలకు మంచి వైద్యం అందించి. వైద్య వృత్తిలో ఉన్నతమైన స్థానం సాధించాలని ఆకాంక్షించారు.

## నరసరావుపేట ఆత్మహత్యాయత్నం ఘటనలో మరొకరి మృతి

**మార్చి 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పల్నాడు జిల్లా, నరసరావుపేటలో డాక్టర్ కుటుంబం ఆత్మహత్యాయత్నం ఘటనలో మరొకరు మృతి చెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వైద్యుడు గోపి ఈరోజు(సోమవారం) చనిపోయారు. నరసరావుపేటలో డాక్టర్ కుటుంబం ఆత్మహత్య తీవ్ర విషాదాన్ని నింపింది. నాదెండ్ల మండలానికి చెందిన డాక్టర్ కుంభ గోపి కుటుంబం నిన్న(ఆదివారం) ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో మూడేళ్ల చిన్నారి మౌనిక, భార్య శంకర కుమారి మృతి చెందగా.. డాక్టర్ గోపి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ కన్నుమూశారు.గోపి కుటుంబం భోపాల్‌లో నివాసం ఉంటోంది. భోపాల్ ఎయిమ్స్‌లో గోపి డాక్టర్‌గా, అతడి భార్య శంకర కుమారి నర్స్‌గా పనిచేస్తున్నారు. వారికి మూడేళ్ల కుమార్తె మౌనిక ఉంది. చిన్నారి మౌనికకు పుట్టినప్పటి నుంచి డౌన్ సింద్రోమ్ అనే అనారోగ్య సమస్య ఉండటంతో తండ్రి గోపి తీవ్ర మనస్తాపం చెందారు. ఈ కారణంగా గోపి కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్రం చేసినట్లు తెలుస్తోంది. గోపి కుటుంబం శనివారం రాత్రి భోపాల్ నుంచి నరసరావుపేటకు వచ్చింది. ఓ లాడ్జిలో రూమ్ తీసుకుని



చిన్నారితో సహా భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. మత్తు ఇంజెక్షన్ తీసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# చిగురుపాడు లో ప్రజల వద్దకు ప్రవీణ్ 51వ రోజు






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు100 గ్రామాలు పర్యటన కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 51వ రోజుకు చేరుకోగా, గ్రామ ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను స్వయంగా విని పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కారం అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. తక్షణమే పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై స్థానిక నాయకులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, చిగురుపాడు సర్పంచ్ గంధం కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు నల్ల మేకల వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# నాడు జగన్.......నేడు రఘురామ..

## దళితులపై దాడులు ఆగకపోతే కూటమి పతనం ఖాయం.

*ఆకివీడు దళితులపై పెట్టిన 57 అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలి- డాక్టర్ గోదా రమేష్ కుమార్ డిమాండ్.*

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రక్షణ కల్పించాల్సిన వ్యక్తులే దళితులపై దాడులు చేయించడం అక్రమ కేసులు పెట్టించడం సిగ్గుచేటు.కూటమి ప్రభుత్వం వెంటనే మేల్కోకపోతే దళిత సమాజం ఐక్యమై తగిన బుద్ధి చెబుతుందని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా రమేష్ కుమార్ హెచ్చరించారు.సోమవారం పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం నల్లగర్లపాడు లోని అంబేద్కర్ నగర్ లో గల డి.బి.హెచ్.పి.ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులోని వెలమ పేటకు వెళ్లి ప్రశాంతంగా ఉన్న గ్రామంలో కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టి, దాడులకు ఉసిగొల్పడం అత్యంత బాధాకరం అని బాధ్యతాయుతమైన ఉప సభాపతి స్థానంలో ఉండి 57 మంది దళితులపై అక్రమ కేసులు బనాయించడం రాజ్యాంగ విరుద్ధం అని రమేష్ అన్నారు. ఇటువంటి చర్యల వల్ల కూటమి ప్రభుత్వానికే ప్రమాదం పొంచి ఉ




ందని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులకు జరిగిన అన్యాయాలను ఆయన గుర్తు చేశారు. అప్పట్లో దళితులకు సంబంధించిన 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా, ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి బాడీని డోర్ డెలివరీ చేశారని, డాక్టర్ సుధాకర్ పై నడిరోడ్డుపై దాడి చేయించి మానసిక ఒత్తిడికి గురిచేసి ఆయన మరణానికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డికి మొరపెట్టుకున్నా న్యాయం జరగలేదు. న్యాయం జరుగుతుందనే ఆశతో దళితులు కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే రఘురామ కృష్ణంరాజు వంటి వ్యక్తులు కులాలను, మతాలను రెచ్చగొట్టి దళితులపై కేసులు పెట్టించడం దురదృష్టకరం.ఇది దళితులను కూటమి ప్రభుత్వం నుండి దూరం చేసే కుట్రలా కనిపిస్తోంది.ప్రభుత్వం వెంటనే స్పందించి ఆకివీడులోని 57 మంది దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డి.బి.హెచ్.పి.ఎస్ డిమాండ్ చేస్తోందన్నారు.ఆకివీడు ఘటనపై దళిత సంఘాలు రగులుతున్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.


# ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమం లో 58 పిర్యాదులు.

*తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలి- అధికారులను ఆదేశించిన పల్నాడు ఎస్పీ.*



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 58 ఫిర్యాదులు అందాయి. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వేగంగా, పారదర్శకంగా మరియు చట్టబద్ధంగా పరిష్కరించేందుకు పల్నాడు జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. నిర్ణీత సమయంలో బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక మోసాలు,కుటుంబ కలహాలు,ఆక్రమణలు మరియు వేధింపులకు సంబంధించి మొత్తం 58 ఫిర్యాదులు అందాయి.వాటిని తక్షణమే సంబంధిత అధికారులకు విచారణ జరపాలని సూచించారు. మండలం లోని ఇక్కుర్రు గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు తన కుమారుడు తన ఆస్తిపాస్తులు,నగదు తీసుకుని, కనీసం పోషణ కూడా ఇవ్వకుండా తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నాడని ఎస్పీ కి మొరపెట్టుకుంది దీనిపై స్పందించిన ఎస్పీ తక్షణమే విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినుకొండకు చెందిన ఒక మహిళ తన భర్త కష్టపడి చేయించిన 8 సవర్ల హారాన్ని నమ్మకంతో ఒక షాపు యజమాని వద్ద ఉంచగా ఇప్పుడు తిరిగి అడిగితే ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదు చేశారు.జీఎస్టీ ఆఫీసులో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రాజుపాలెం మండలానికి చెందిన ఒక నిరుద్యోగి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేసిన ఘటనపై బాధితుడు ఎస్పీ ని ఆశ్రయించారు. లోన్ ఈఎంఐల విషయంలో పిడుగురాళ్లకు చెందిన ఒక వ్యక్తిని అతని బంధువులను ఫోన్లలో అసభ్యంగా దూషిస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్న హెచ్‌డిబి ఫైనాన్స్ వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందింది.మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించి వారికి త్వరితగతిన న్యాయం చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు సమస్యలు వివరించడంలో మరియు దరఖాస్తులు వ్రాయడంలో పోలీస్ సిబ్బంది భాదితులకు ప్రత్యేక సహకారం అందించారు.

# మార్గదర్శకులకు సన్మానం పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తాడికొండ మండలం లాం చలపతి ఇంజనీరింగ్ కాలేజీ లో సోమవారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-౹ా4 మొదటి వార్షకోత్సవ కార్యక్రమంలో పాల్గొని, బంగారు కుటుంబాలకు చేయూతనిస్తున్న మార్గదర్శకులకు సన్మానం చేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నుంచి డిప్యూటీ తాసిల్దార్‌గా బోయిన కిషోర్ విజయం



**చీరాల, మార్చి 30 (క్రైమ్ కౌంటర్)**: బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బోయిన కిషోర్ అసాధారణ ప్రతిభ కనబరిచి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏ పి పి ఎస్ సి) నిర్వహించిన గ్రూప్-2 ఫలితాలలో డిప్యూటీ తాసిల్దార్‌గా ఎంపికయ్యారు. చీరాల మండలం బోయినవారిపాలెం గ్రామానికి చెందిన కిషోర్, 2018 బ్యాచ్‌లో సివిల్ కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాలయం పరిధిలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. విధి నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్‌తో ఈ విజయాన్ని సాధించడం విశేషం. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఉమేష్ కిషోర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఒక కానిస్టేబుల్ స్థాయి నుంచి గెజిటెడ్ ఆఫీసర్ స్థాయికి ఎదగడం శాఖలోని అందరికీ స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. కిషోర్ సాధించిన ఈ విజయంతో ఆయన స్వగ్రామం బోయినవారిపాలెంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

అవకాశం కల్పించేందుకు ప్రయత్నం జరిగినా కుదరలేదు. కర్నూలు, నంద్యాల, ఆలూరు, బనగానపల్లె, ఆదోని.. అనంతపురం అర్బన్, గుంతకల్లు, రాయదుర్గం, కదిరి, రాప్తాడు, తాడిపత్రి.. పలమనేరు, మదనపల్లె, శ్రీకాళహస్తి.. కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, రాయచోటి నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు ఎక్కువ. గత ఎన్నికల్లో పుట్టపర్తి నుంచి పల్లె రఘునాథరెడ్డి కోడలు సింధూరారెడ్డిని టీడీపీ బరిలోకి దింపింది. అలాగే కడపలో మాధవి పోటీ చేశారు. ఈసారి సీమ నుంచి మరింత మంది మహిళలు చట్టసభల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఉత్తరాంధ్రలో.. రాష్ట్రంలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న స్థానం భీమిలి. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భీమిలితోపాటు పెందుర్తి, విశాఖపట్నం ఉత్తరం, విశాఖపట్నం తూర్పు, పాయకరావుపేట, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం స్థానాల్లోనూ మహిళా ఓటర్లు ఎక్కువే. వీటిలో శ్రీకాకుళం నుంచి గొండు శంకర్ టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన సతీమణి గొండు స్వాతి టీడీపీ మహిళా అధ్యక్షురాలిగా చురుగ్గా ఉన్నారు. దీంతో మహిళా రిజర్వేషన్‌పై ఎలాంటి బెంగ లేదు. నరసన్నపేట టీడీపీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కుమార్తె బగ్గు అర్చన ఇప్పటికే రాజకీయంగా క్రియాశీలంగా ఉన్నారు. అలాగే ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీలకు పొందూరు ఎంపీపీగా సుదీర్ఘకాలం చేసిన అనుభవం ఉంది. అసెంబ్లీలో ఇలా.. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఏపీలో శాసనసభ స్థానాల సంఖ్య 175 నుంచి 263కి పెరుగుతాయి. దీంతోపాటు 33 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వస్తే 87 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారు. ప్రస్తుత సభలో ముగ్గురు మహిళా మంత్రులు సహా కేవలం 21 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. లోక్‌సభలో ఇలా.. లోక్‌సభలో సీట్ల సంఖ్య 543 నుంచి 816కి పెరిగే అవకాశం ఉంది. మహిళల వాటా ఏకంగా 273కి చేరుతుంది. ఆంధ్రలో ఇప్పుడు 25 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. పునర్విభజన తర్వాత అవి 37-38కి చేరతాయి. వాటిలో 12-13 స్థానాలు మహిళలవే.

## విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తెనాలి





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : తాడికొండ మండలం లాం గ్రామంలో 3కోట్ల రూపాయలతో నిర్మించనున్న 33/11ఖఎ విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనికొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ .

## ఐ హెచ్ఆర్ఎఫ్ నెల్లూరు జిల్లా చైర్మన్ గా ఎస్ .నాగూర్ భాష ఎంపిక







క్రైమ్ కౌంటర్ న్యూస్: కర్నూలు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ×ఎ=ఖీ సంస్థ నెల్లూరు జిల్లా చైర్మన్ గా నెల్లూరు జిల్లా అనుమసముద్రం పేటకు చెందిన సయ్యద్ నాగూర్ భాష గారు ఎంపికయ్యారని ఐ. హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు సోమవారం ఇంటర్నేషనల్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ నుండి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి గారు ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం నూతనంగా నియమితులైన ఐ హెచ్ఆర్ఎఫ్ నెల్లూరు జిల్లా చైర్మన్ సయ్యద్ నాగూర్ భాష గారు మాట్లాడుతూ మానవ హక్కుల సమస్యలపై న్యాయ సహాయం అందించడం మానవ హక్కుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సామాన్య పౌరులకు ప్రజలకు రాజ్యాంగబద్ధంగా ఉన్న చట్టాలను అవగాహన కల్పించి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నిషేధం గురించి బాల్య వివాహాలను అరికట్టే విధంగా సైబర్ క్రైమ్ నియంత్రణ చర్యలు తీసుకునే విధంగా అందరికీ అవగాహన కల్పించడంలో నా వంతు కృషి చేస్తూ విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు

# కాలు కోల్పోయి ఇల్లు అమ్ముకుని వీధిన పడ్డాను..

### ప్రభుత్వం ఆదుకోవాలి- వేమవరపు రమేష్ ఆవేదన.

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట – పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం గారపాడు గ్రామానికి చెందిన వేమవరపు రమేష్ తన దయనీయ స్థితిని వివరిస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద మీడియా ముందు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి వైద్య ఖర్చుల కోసం ఉన్న ఇంటిని అమ్ముకుని ప్రస్తుతం అప్పుల ఊబిలో చిక్కుకున్న తన కుటుంబాన్ని ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఆయన వేడుకున్నారు. 2024లో జరిగిన ఒక ప్రమాదం కారణంగా రమేష్ కుడికాలుకు తీవ్ర గాయమవగా ఆ సమయంలో సర్జరీ చేసి కాలులో రాడ్డు వేశారని అప్పుడు ప్రభుత్వం ఆయనకు 50% సదరం సర్టిఫికేట్ మంజూరు చేసిందని తెలిపారు. అయితే 2025లో కాలులోని రాడ్డు కారణంగా ఇన్ఫెక్షన్ సోకడంతో వైద్యులు ఆయన కుడి కాలును పూర్తిగా తొలగించాల్సి వచ్చింది. ప్రస్తుతం తాను 100% వికలాంగుడినని తనకు పూర్తిస్థాయి సదరం సర్టిఫికేట్ ఇచ్చి దానికి తగ్గట్లుగా పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం దాదాపు 14 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని దాని కోసం తన సొంత ఇంటిని కూడా అమ్ముకోవాల్సి వచ్చిందని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిలువ నీడ లేక, అప్పుల బాధతో కుటుంబం కుంగిపోతోందని తెలిపారు. రమేష్ భార్య ఒకవైపు భర్తను, మరోవైపు 90% మానసిక వైకల్యంతో బాధపడుతున్న చిన్న కుమార్తెను చూసుకోవాల్సి వస్తోందని దీంతో జీవనోపాధి కూడా కరువైందని పేర్కొన్నారు. రమేష్ పెద్ద కుమార్తె ప్రస్తుతం బి.టెక్ చదువుతోంది. అయితే ఆర్థిక స్తోమత లేక కాలేజీ ఫీజులు కట్టలేక ఆమె చదువు ఆగిపోయే పరిస్థితి నెలకొందని ప్రభుత్వం చొరవ తీసుకుని ఆమె చదువుకు సహాయ సహకారాలు అందించాలని రమేష్ విన్నవించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం నా కుటుంబం అత్యంత దయనీయ స్థితిలో ఉంది. కలెక్టర్ వెంటనే స్పందించి నాకు 100% సదరం సర్టిఫికేట్ ఇప్పించి, పూర్తిస్థాయి పెన్షన్ మంజూరు చేసి మా కుటుంబానికి ఆర్థిక సాయం అందించి, నా




కుమార్తె చదువుకు భరోసా కల్పించాలని కోరుతున్నాను అని రమేష్ తన గోడును వెళ్లబోసుకున్నారు.

# పిడుగురాళ్లలో మొదటి ఫేజ్ లో 1277 మందికి టిడ్కో ఇళ్ల అందజేత

### కొండమోడులో టిడ్కో ఇళ్ల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం



క్రైమ్ కౌంటర్ పిడుగురాళ్ల- పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని కొండమోడు టిడ్కో ఇళ్ల సముదాయంలో సోమవారం సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పాల్గొని, లబ్ధిదారులను సత్కరించి ఇళ్ల తాళాలను అందజేశారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ మంజూరైన 2832 ఇళ్లకు గానూ 1277 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలకు రూ. 83 కోట్లు, వసతుల కల్పన కోసం రూ. 14 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వం మహిళల పేరిట మంజూరు చేసిన ఇళ్లలో లబ్ధిదారులే నివాసం ఉండాలని వీటిని మీ కుటుంబానికి ఆస్తిగా, వారసత్వంగా ఇవ్వాలే తప్ప అమ్మాలనే ఆలోచన చేయవద్దన్నారు లబ్ధిదారులందరూ వెంటనే టిడ్కో ఇళ్లలోకి మారకపోతే కాలనీలు అసాంఘిక కార్యకలాపాలకు, దొంగతనాలకు ఆస్కారం ఉంటుందన్నారు. కాలనీలో వసతుల కల్పన, నిర్వహణ కోసం లబ్ధిదారులందరూ ఒక సొసైటీగా ఏర్పడి కృషి చేయాలన్నారు. లబ్ధిదారులు టిడ్కో ?కాలనీల్లో నివసిస్తే ప్రత్యేకంగా రేషన్ దుకాణాన్ని కూడా ఏర్పాటు చేయడంతో పాటూ భవిష్యత్తులో కమ్యూనిటీ పార్కు, అంగన్వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం వంటి సౌకర్యాలను కల్పిస్తామన్నారు. కొండమోడు టిడ్కో సముదాయంలో ఇళ్ల నిర్మాణ వివరాలను కలెక్టర్ వెల్లడించారు. పేదల సొంతింటి కల నెరవేరుతోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. 2016లో ఈ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించి ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు రాష్ట్రవ్యాప్తంగా గృహప్రవేశాలకు శ్రీకారం చుట్టారు అని ఆయన పేర్కొన్నారు. ఫేజ్ 2 పనులను కూడా త్వరలోనే పూర్తి చేసి మిగిలిన లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బంజర భూమి కాదు.... 1971 లోనే శిస్తు కట్టాం.

**పదిమంది మాదిగలను హక్కుదారులుగా గుర్తించాలి. సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలి. ఎస్సీ నాయకుల డిమాండ్.**

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –గురజాల నియోజకవర్గం మాచవరం మండలం తాడుట్ల గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 345-1 లో 18 ఎకరాల పొలాన్ని 1971 లో మా పూర్వీకులు శిస్తు కట్టుకొని సాగు చేసుకుంటున్నారని మా తరంలో ఇప్పటివరకు మాకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని గ్రామానికి చెందిన మీసాల వెంకయ్య మరి కొందరు సోమవారం కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 1971లో మా తాతలు, తండ్రులు ఆ భూమిని సాగు చేసుకున్నారని అప్పుడు శిస్తు కూడా కట్టారని అది మా కుటుంబ సభ్యులందరూ ఇప్పటివరకు సాగు చేసుకుంటున్నామని మాకు పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్ ని కోరామని తెలిపారు. ఎస్సీలమైన (మాదిగ)మా 10 కుటుంబాలు సాగు చేసుకుంటున్నామని ఆ పొలము పై మేమే జీవిస్తున్నామని ఇప్పటికి వరకు ఆ సర్వే నెంబర్ లో ఎవరి పేరు నమోదు కాలేదని ఎమ్మార్వో తెలిపారని కలెక్టర్ మా యందు దయవుంచి గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు మంజూరు చేయాలని కోరుకుంటున్నామని




తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు బాబు మాదిగ, అశోక మాదిగ, మీసాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఇసుక, మట్టి దోపిడీ.. వైసీపీ మాజీ ఎంపీ క నుసన్నల్లో దందా

ప్రభుత్వానికి నివేదిక.. స్థానికుల నుంచీ ఫిర్యాదులుప్రభుత్వం ప్రజల మేలుకోరి ఉచిత ఇసుకను అందిస్తోంది. వాణిజ్య అవసరాలకు మాత్రమే నిర్దిష్ట ధరకు ఇసుక సరఫరా చేస్తోంది. అయినా సరే ఉచిత ఇసుక సరఫరాపై ప్రజా సంతృప్త స్థాయి తక్కువగా ఉంటోంది. ఇలాంటి జాబితాలో కోనసీమ జిల్లా తొలి వ రుసలో ఉంది. గోదావరి నది ప్రవహించే ఈ జిల్లాలో ఇసుక పుష్కలంగా లభిస్తున్నా ప్రజాసంతృప్త స్థాయి ఎందుకు తగ్గుతోంది? ఉచిత ఇసుక ఎటుపోతోంది? ప్రజలు ఎందుకు అసంతృప్తిగా ఉంటున్నారు? ఈ ప్రశ్నలకు సర్కారు సమాధానాలను అన్వేషించగా అసలు విషయం బయటపడింది. ఇందుకు కారణమేంటంటే.. ఇసుక అక్రమ తవ్వకాలు. ప్రజలకు, ప్రభుత్వ అవసరాలకు దక్కాల్సిన ఇసుక పక్కదారి పట్టడమే. దర్జాగా రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక దోపిడీ జరుగుతోంది. దీనికి నేతృత్వం వహిస్తోంది కూటమి నేతలో, ప్రజాప్రతినిధులో కాదు. వైసీపీలో కీలక నే తగా ఉన్న ఓ మాజీ ఎంపీ.. ఆయన మరో ఇద్దరు అనుచరులు. నదీ గర్భాల్లోని విలువైన ఇసుకను తోడేస్తున్నారు. ఈ దోపిడీకి జిల్లాలోని ఓ కీలక ఉన్నతాధికారి ఆశీస్సులు, అండదండలున్నాయి. పార్టీలు, హోదాలకు అతీతంగా వైసీపీ నేతతో అధికారులు అంటకాగుతూ వాటాలు దండుకుంటున్నారు. ఫలితంగా కోనసీమలో గోదావరి గుల్ల అవుతోందంటూ ప్రభుత్వానికి నివేదికలు అందాయి. ఇటు గనుల శాఖకు, అటు ప్రభుత్వానికి ఇసుక, ఎర్రమట్టి దోపిడీపై నివేదికలు చేరాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకూ స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఆయా ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు, అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు.

ఎవరి వాటా వారిదే కోనసీమ జిల్లాలోని ఓ కీలక ఉన్నతాధికారికి 25-30 శాతం వాటా ఇస్తున్నారని తెలిసింది. ఇసుక అక్రమ తవ్వకాలు, అమ్మకాల ద్వారా వచ్చే అడ్డగోలు ఆదాయంలో ఆ అధికారికి నెలనెలా వాటా పంపిస్తున్నారని సమాచారం. ఇక కొత్తపేట, పి.గన్నవరంలోని ఇద్దరు నేతలకు పదిశాతం చొప్పున వాటా ఇస్తున్నారని, అందుకే వారు అక్రమ తవ్వకాల పట్ల మౌనంగా ఉంటన్నారని తెలిసింది. అక్రమ తవ్వకాలు, తరలింపు వల్ల గనుల శాఖకు సీనరేజీ ఫీజులు రావడం లేదు. నేతల దందా వల్ల ప్రజలకు ఉచిత ఇసుక సకాలంలో అందడం లేదు. అధికారిక రీచ్‌లున్న చోట తీస్తున్న ఇసుకకు సంబంధించిన సీనరేజీ ఫీజు కూడా గనుల శాఖ ఖాతాకు చేరడం లేదని, ఓ ఉన్నతాధికారి అకౌంట్‌కు ఆ నిధులు మళ్లించారని గుర్తించారు.

18 అనధికార రీచ్‌లు

ఉచిత ఇసుక పంపిణీ ప్రారంభం అయినప్పటి నుంచి కోనసీమ జిల్లా ప్రజాసంతృప్త స్థాయిలో అడుగున ఉంటోంది. దీంతో జిల్లాలో ఏం జరుగుతోంది? ఇసుక తవ్వకాలు, పంపిణీ, రవాణా ఎలా ఉంది? ప్రజలెదుర్కొంటున్న సమస్యలు, క్షేత్రస్థాయిలో సవాళ్లు ఏమిటా అని ప్రభుత్వం ఆరాతీసింది. అందిన రెండు నివేదికల్లో విస్తుపోయే అంశాలున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వైసీపీ మాజీ ఎంపీ కోనసీమలో ఇసుక, ఎర్రమట్టి, ఇతర వ్యాపారాలను గుప్పిటపట్టారు. గోదావరి నది సొంతం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో కూడా అధికారులను నియంత్రిస్తున్నారు. జిల్లాకు చెందిన ఓ కీలక ఉన్నతాధికారితో లోపాయకారీ ఒప్పందం చేసుకున్నారు. ఆ అధికారికి వైసీపీ ప్రభుత్వంలో ఆ నేతే పోస్టింగ్ ఇప్పించారు. నాటి పరిచయాన్ని ఇప్పుడు వాడుకుంటున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలకు ఆ అధికారి రాచబాటలు వేశారు. దీంతో కేవలం రెండు నియోజకవర్గాల పరిధిలోనే 18 అనధికారిక రీచ్‌లను నడుపుతున్నారని గుర్తించారు. ఇవిగో అక్రమ తవ్వకాలు మందపల్లి పరిధిలో అనధికారిక ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేశారు. నదిలోనే రహదారిని ఏర్పాటు చేశారు. రాత్రి, పగలు తేడాలేకుండా 24 గంటలూ ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి వందలాది లారీలు నిత్యం ఇసుకను తీసుకెళుతున్నాయి. ఊబలంక పరిధిలో అధికారిక రీచ్ ఉంది. కానీ అక్కడ ఇసుక తవ్వడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన జియో కోఆర్డినేట్స్‌కు సుదూరంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ఊబలంక నుంచి జొన్నాడ పాత బ్రిడ్జి వరకు నదిలో రహదారిని ఏర్పాటు చేశారు. ఆత్రేయపురం గ్రామ పరిధిలో అధికారిక రీచ్‌లు లేవు. ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవు.

క్రైం కౌంటర్ ప్రకాశం

మంగళవారం 31 మార్చి 2026




క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా.... మార్కాపురం మున్సిపల్ కార్మికులకు వేతనాలు,12వ పి.ఆర్.సి, సమ్మె కాలపు జీతాలు, ఒప్పందాల జీవోలు జారీ చేయాలి చేయాలంటూ మార్కాపురం కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిరసన. పాల్గొన్నారు...

## మీర్జా ఉస్మాన్ బేగ్ భౌతిక దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు కుందూరు, జంకె, అన్నా..



క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా..... వైయస్సార్సీపీ కొండేపి నియోజకవర్గ పరిశీలకులు మీర్జా షంషీర్ అలిబేగ్ తండ్రి నా1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు మీర్జా ఉస్మాన్ అలిబేగ్ , నిన్న సాయంత్రం హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతూ అకస్మాత్తుగా కన్నుమూశారు. ఆయన పార్థీవ దేహాన్ని మార్కాపురం తీసుకువచ్చారు.. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు కుందూరు నాగార్జున రెడ్డి, జంకే వెంకటరెడ్డి, అన్నా వెంకట రాంబాబులు పెద్దలు సీనియర్ సిటిజెన్ మీర్జా ఉస్మాన్ అలీబేగ్ గారి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వారి కుమారుడు మీర్జా షంషీర్ అలీబేగ్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.......

## ట్రాఫిక్ రద్దీ సమావేశం




ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,ఢిల్లీ లోని పార్లమెంట్ భవనంలోని కమిటీ హాల్ లో గృహ , పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన “ నగరాలలోస్మార్ట్ ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థల ద్వారా ట్రాఫిక్ రద్దీని పరిష్కరించే వ్యూహాలు’ అనే అంశంపై సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలోకమిటీ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## గజ్జ పూజ కార్యక్రమం

ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి, పొదిలి శ్రీ నటరాజ కూచిపూడి నాట్యాలయంలో కూచిపూడి నేర్చుకుంటున్న చిన్నారులకు గజ్జ పూజ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. నాట్య గురువు కే లక్ష్మి ఆధ్వర్యంలో గజ్జ పూజ కార్యక్రమం మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.. కూచిపూడి నేర్చుకుంటున్న చిన్నారులు అత్యంత భక్తి శ్రద్ధలతో ముందుగా వినాయకునికి నటరాజ స్వామికి నమస్కరించి మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నాట్య గురువు కే లక్ష్మి మాట్లాడుతూ గజ్జ పూజ జరిగిన చిన్నారులకు ప్రదర్శన చేసేందుకు అర్హత పొందుతారని నటరాజ స్వామి ఆశీస్సులతో చిన్నారులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు కూచిపూడి నేర్చుకోవాలనుకునే చిన్నారులు 7780698718... నెంబర్ ను సంప్రదించాలని కోరారు. గజ్జ పూజ చిన్నారులకు ఎంతగానో పవిత్రమైనదని అన్నారు మన సాంప్రదాయ కలలను ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నదని అన్నారు. చిన్నారులు గజ్జ కట్టి నాట్యాన్ని ప్రదర్శించారు అనంతరం చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ ను కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి, ,ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లాలో కనిగిరి నియోజకవర్గం లో డా. భీం రావ్ రాంజీ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రత్యేక అతిథిగా రావాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ శాఖా మంత్రి చిరాగ్ పాశ్వాన్ గను ఒంగోలు పార్లమెంటు సభ్యులుమాగుంట శ్రీనివాసులు రెడ్డి సోమవారం ఆహ్వానించారు.

### ప్రజా ఫిర్యాదులను ఆలస్యం లేకుండా విచారించి, బాధితులకు వేగవంతమైన న్యాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,

క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా.....ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంకు 61 ఫిర్యాదులుజిల్లా ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ , మరియు పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం)ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని నలుదిక్కులా నుండి వచ్చిన ఫిర్యాదిదారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ సమస్యలకు సంబంధించిన వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ ,కి మరియు పోలీస్ అధికారులకు సమర్పించి, వారియొక్క సమస్యలను వివరించారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి, వారి ఫిర్యాదుల వివరాలను తెలుసుకొని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.అందిన ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ , సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, ప్రతి ఫిర్యాదుపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.,మీకోసం” కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల విషయంలో ఎలాంటి అలసత్వం చూపకుండా, నిర్ణీత గడువులోనే పరిష్కారం అందించాలని అధికారులను జిల్లా ఎస్పీ , ఆదేశించారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేక దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే సంఘటన స్థలాలను సందర్శించి, చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులకు సూచించారు.అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్–డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్ కేసులు, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణ కుమార్, ఒంగోలు రూరల్ సీఐ శేషగిరి రావు, కొండెపి సీఐ సోమశేఖర్, సంతమాగులూరు సీఐ వెంకటరావు, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.....




## రైతు శిక్షణ కార్యక్రమం



వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి, పోకూరి మాల్యాద్రి,మండలంలోని పోలినేని చెరువు రైతుసేవ కేంద్రం లో సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు సమగ్ర పోషకాల యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమశీ ఆత్మ ప్రకాశం జిల్లా సౌజన్యం తో మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులను ఉద్దేశిస్తూ గ్రామం లోని రైతులందరు రకరకాల పంటలపై తగిన అవగాహన ఉండాలని వాటినుండి లాభసాటి వ్యవసాయం చేయాలనీ కోరారు. మినుము, కంది, వరి ,జొన్న, పత్తి మరియు పొగాకు వంటి పంటల మీద సాగు యాజమాన్య పద్ధతుల గురించి రైతులతో చర్చించారు. స్థానిక రైతులు అడిగిన సమస్యలకు తగిన సలహాలు సూచనలను చేసారు. ఈ కార్యక్రమము లో మండల వ్యవసాయ సిబ్బంది అందరూ,సబ్ డివిజన్ టెక్నికల్ వ్యవసాయ అధికారి జి మధు , ఆత్మ సిబ్బంది వీరాంజనేయ కేశవ్ , గ్రామ నాయకులూ శనివారపూ మాల్యాద్రి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లు, రిక్షాలు పంపిణీ కార్యక్రమం! ఎం ఎల్ ఏ ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 2 ట్రాక్టర్లు 43 రిక్షాలు 258 డస్ట్ బిన్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పంపిణీ చేశారు ఎంపీడీవో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మోపాడు గ్రామపంచాయతీకి ఓగూరు గ్రామ పంచాయతీకి రోజువారి తడి చెత్త పొడి చెత్త సేకరణ లో భాగంగా రెండు ట్రాక్టర్లను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి పంపిణీ చేయడం జరిగినది అదేవిధంగా 43 రిక్షాలను 258 డస్ట్ బిన్నులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెపి రత్నజ్యోతి ఎంపీడీవో , ఈ ఓబులేష్ డిప్యూటీ ఎంపీడీవో ,ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు వక వెంకటేశ్వర రెడ్డి 19 గ్రామ పంచాయితీల డెవలప్మెంట్ ఆఫీసర్స్ గ్రీన్ అంబాసిడర్ గ్రీన్ గార్డ్స్ స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ మెడబలిమి రమణయ్య , తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, లోకేష్ చేతులమీదుగా పురస్కారం



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,మున్సిపాలిటీ పరిధిలోని చుట్టుగుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కండ్రా మాల్యాద్రికి ప్రత్యేకగుర్తింపు లభించింది.రాష్ట్రస్థాయిలోపార్టీ ఆవిర్భావం నుంచి విశిష్ట సేవలు అందించిన 44 మందిని ఎంపిక చేసి విజయవాడలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానించారు. వారిలో కండ్రా మాల్యాద్రికి ఒకరు. ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో మాల్యాద్రికి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహంతోపాటు మంగళగిరి చేనేత వస్త్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ అందజేశారు. వారిద్దరూ 44 మందితో కలిసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు. మాల్యాద్రి గతంలో మున్సిపల్ కౌన్సిలర్ గా, రెండుసార్లు పట్టణ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా కండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ పార్టీలో సీనియర్ల సేవలను గుర్తించి సత్కరించడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలను తెలిపారు.

క్రైమ్ కౌంటర్
విజయవాడ

# 2,50,893 ఇళ్లను పేదలకు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు



**మార్చి 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి: సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మట్నత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మట్నదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మట్నత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపుకుంటున్నాం. ఇది ఒక చరిత్ర. మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోంది. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్ధిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ జచీ+ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యత' అని అన్నారు.

# "పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ - 2026"



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** "పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ -- 2026" గ్రాండ్ సక్సెస్ కైకలూరు నియోజకవర్గ బీజేపీ కార్యకర్తలు ఒ నాయకుల కోసం ప్రత్యేక ప్రశిక్షణా తరగతులు నాలుగు మండలాల అధ్యక్షుల సమక్షంలో ముదినేపల్లిలో నిర్వహించబడిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ హాజరై బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి విక్రమ్ కిషోర్,సుధాకర్ కృష్ణ, మరియు జిల్లా , రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రముఖులు పాల్గొని ఈ క్రింద అంశాలపై మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం చే పార్టీ బలోపేతం చేయటానికి జరిచేయబడిన అంశాల పై రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కార్యకర్తలకు పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు,బూత్ నిర్వహణపై శిక్షణ,కేంద్ర ప్రభుత్వ విజయాలు, ప్రచార పద్ధతులు, నాయకత్వ నైపుణ్యాలు, ప్రజలతో అనుసంధానం మొదలైన వాటిపై అవగాహన కల్పించాలని ,బూత్ స్థాయి నుంచి నాయకత్వం తయారు చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రజలకు తెలియచేయాలని,కైకలూరు నియోజక వర్గంలోనే ముదినేపల్లి మండలం లో జనతా వారధి ద్వారా కోటప్రోలు కృష్ణ ప్రజానమస్యలు తెలియచేస్తూన్నారని,అధికారుల ద్వారా పరిష్కారం చేయిస్తున్నామన్నారు బి.జే.పీ.పార్టీ చేస్తున్న పథకాలు పై ప్రతి గ్రామంలో తెలియచేయ్యాలన్నారు

ముదినేపల్లి --- వి కన్వెన్షన్ హాల్ కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాల కార్యకర్తలు, నాయకులు మరియు ఆసక్తి గల ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హాజరు నమోదు క్యూ.అర్. కోడ్ ద్వారా నమోదు చేసి సరళ ఎప్ ద్వారా నమోదు చేశారు అందరికీ భోజనం ఏర్పాటుచేశారు ప్రతి గ్రామంలోనూ బి.జే.పీ. పథకాలు ప్రజలకు తెలియచేసి,పార్టీ బలోపేతం చేయాలన్నారు

# డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు.. వైసీపీ ఎమ్మెల్సీ భార్యకు ఊరట..




రాజమహేంద్రవరం: వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు జిల్లా కోర్టులో ఊరట లభించింది. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో లక్ష్మీదుర్గపై జారీ చేసిన నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను న్యాయస్థానం రద్దు చేసింది. 15 రోజులకు ఒకసారి పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని.. పాస్ పోర్ట్ స్వాధీనం చేయాలని లక్ష్మీకి ఆదేశాలు జారీ చేసింది కోర్టు. ఈ సందర్భంగా డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల రక్షణపై కాకినాడ జిల్లా ఎస్పీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించింది. తనపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని లక్ష్మి ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆమె అభ్యర్థనపై సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తీర్పు వెలువరించారు.

అయితే, తీర్పు అనంతరం డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబం తరఫు న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'నాన్ బెయిలబుల్ వారెంట్ రీకాల్ చేసినంత మాత్రాన కేసు బలహీన పడినట్లు కాదు. మా న్యాయపోరాటం ఆగదు. నిందితులు తప్పించుకోలేరు, శిక్ష తప్పదు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల ఇంటి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు తిరుగుతున్నారు. నవంబర్ 30లోగా కేసు విచారణ పూర్తై తీర్పు వస్తుంది. నాన్ బెయిలబుల్ వారెంట్ రద్దు తప్పుడు సంకేతాలు తీసుకువెళ్తుంది. హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ పాత్రపై ఆధారాలు ఉన్నాయి' అని తెలిపారు.

# వేప చెట్లపై తెగుళ్ల దాడి

కొమ్మలు ఎండిపోయి చెట్టు చనిపోయే ముప్పు
రాష్ట్రంలో వ్యాధిని గుర్తించిన ఉద్యాన వర్సిటీ
సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచన



**మార్చి 30 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర వృక్షం వేప చెట్టుకు ఆపద వచ్చింది. అంతుచిక్కని వ్యాధితో వేపచెట్లు ఎండిపోతున్నాయి. కొమ్మలన్నీ పై నుంచి క్రమంగా కిందకు ఎండిపోతూ, పూత మాడిపోతోంది. దీనివల్ల వేప గింజల ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోతుందని రైతులు చెప్తున్నారు. భారతీయ సంస్కృతి, ఆయుర్వేదంలో సర్వరోగ నివారిణిగా వేప చెట్టుకు పేరుంది. అలాంటి వేపచెట్లన్నీ ఎండిపోతుండటంపై ప్రజల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే తెలంగాణలో వేలాది వేప చెట్లు చనిపోతున్నట్లు సమాచారం. 'డై బ్యాక్', 'టీ దోమ' సోకడం వల్ల ఈ విధంగా వేపచెట్లు దెబ్బతింటున్నాయని ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచిస్తున్నారు. లేకపోతే వేప చెట్లు సమూలంగా అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. డై బ్యాక్ వ్యాధిని 1990 దశకంలో ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ సమీపంలో గుర్తించారు. అప్పటి నుంచి ఈ తెగులు దేశంలోని అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఇప్పుడు ఏపీలోనూ కనిపిస్తోంది. ఇది తీవ్రరూపం దాల్చక ముందే సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధి రెండు రకాలుగా ఉంటుంది. ఫోమోప్సిస్ అజాడిరక్టే అనే శిలీంద్రం(ఫంగస్) చెట్టు కణజాలంపై దాడి చేసి, చెట్టుకు పోషకాల సరఫరాను నిలిపివేస్తుంది. శిలీంద్రంతో పాటు టీ దోమ అనే కీటకం కొమ్మల్లో ఉండే రసాన్ని పీల్చడం వల్ల చెట్టు బలహీనమవుతుంది. దీంతోపాటు టీ దోమ చేసే గాయాల గుండా శిలీంద్రం చెట్టు లోపలికి ప్రవేశించడం వల్ల చెట్టు త్వరగా చనిపోతుంది. దీంతో వేప గింజల ఉత్పత్తి 100శాతం నిలిచిపోయి, వేప నూనె, వేప పిండి తయారీ రంగం దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధిని ఉద్యాన వర్సిటీ శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించి, నివారణ మార్గాలను సూచించినట్లు ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు ఆదివారం మీడియాకు వివరించారు.తీసుకోవాల్సిన చర్యలు ఇవీ.. తెగులు సోకిన ఎండు కొమ్మలను 15 సెంటీమీటర్ల దిగువున ఆరోగ్యంగా ఉన్న చోట కత్తిరించాలి. కత్తిరించిన ఎండు కొమ్మలను వేప చెట్లకు దూరంగా తీసుకెళ్లి తగలబెట్టాలి. లేకపోతే.. అందులోని శిలీంద్ర బీజాలు గాలి ద్వారా ఇతర ఆరోగ్యకరమైన చెట్లకు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. ఎండు కొమ్మలను కత్తిరించాక లీటరు నీటిలో ఒక గ్రాము కార్బెండిజిమ్(శిలీంద్రనాశిని), రెండు మిల్లీలీటర్ల ప్రొఫెనోఫ్ష?స(కీటక నాశిని)లను కలిపి, చెట్టు చిగుళ్లు, కొమ్మలు బాగా తడిసేలా పిచికారి చేయాలి. చెట్ల కింద రాలిన వేప ఎండుటాకులతో సాయంత్రం వేళ పొగ వేయడం ద్వారా టీ దోమలను అరికట్టవచ్చు. చెట్టు మొదలులో వేప పిండి, సేంద్రియ ఎరువులు వేయడం ద్వారా చెట్లకు రోగ నిరోధక శక్తిని పెంచవచ్చని ఉద్యాన శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# ఏపీలో నక్సలిజం ఎండ్‌కి వచ్చింది: ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా




**అమరావతి, మార్చి 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మావోయిస్ట్ ఏఓబీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చెల్లూరు నారాయణరావు ఆదివారం ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. నారాయణరావుతో పాటు ఏఓబీ స్పెషల్ జోనల్, ఏరియా, డివిజనల్ కమిటీకి చెందిన పలువురు సభ్యులు కూడా లొంగిపోయారు. వారు తమ ఆయుధాలను పోలీసులకు స్వాధీనం చేశారు. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం విజయవాడలో మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మార్చి 31వ తేదీలోగా నక్సల్స్ లొంగిపోవాలని కేంద్రం ఆదేశించిందని, ఈ రోజు(సోమవారం)తో ఏపీలో నక్సలిజం ఎండ్‌కి వచ్చిందని డీజీపీ అన్నారు.కేంద్రం హెచ్చరికల తర్వాత చాలా మంది నక్సల్స్ లొంగిపోయారని చెప్పారు. జనజీవన స్రవంతిలో కలవాలని తాము నక్సల్స్‌కు పిలుపు ఇచ్చామని తెలిపారు. నేడు తొమ్మిది మంది వరకు నక్సలైట్లు తమ వద్ద లొంగిపోయారని వెల్లడించారు. 36 ఏళ్లుగా నక్సల్స్ ఉద్యమంలో పని చేసిన నారాయణ రావుతో పాటు తొమ్మిది మంది లొంగిపోయారన్నారు. అరెస్ట్ అయిన వారిలో పోడియం రాజే, కర్తం ఆడమే, ముచ్చిక మాస, మడవి జోగి, ముచ్చిక లక్ష్మణ్, కడితి హుర్రే ఉన్నారని తెలిపారు. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'చెల్లూరి నారాయణ రావుపై రూ. 25 లక్షలు.. కర్తం లచ్చుపై రూ. 5 లక్షలు.. పోడియం రాజే, ముచ్చిక మాస, మడవి జోగి, కర్తం ఆడమేలపై రూ. 4 లక్షలు (ఒక్కొక్కరిపై).. మాదివి అడామా, ముచ్చిక లక్ష్మణ్, కడితి హుర్రేలపై రూ. 1 లక్ష (ఒక్కొక్కరిపై) చొప్పున రివార్డు ఉంది. ఆ మొత్తం వారికి లభిస్తుంది. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.20,000 అందజేస్తాం. ఇటీవల జరిగిన ఎదురు కాల్పుల్లో 18 మంది నక్సల్స్ చనిపోయారు. కృష్ణా, ఏలూరు, ఎన్‌టీఆర్ కాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో నేరాలకు పాల్పడేందుకు వచ్చిన అజ్ఞాత మావోయిస్టు దళాల కుట్రలను ఏపీ పోలీసులు భగ్నం చేశారు. ఈ క్రమంలో 50 మంది దళ సభ్యులను అరెస్టు చేశాం. ఇప్పుడు ఏపీ నక్సల్స్ ఫ్రీ రాష్ట్రం అని గొప్పగా చెబుతున్నాం. గణపతి మన రాష్ట్రంలో లేరు. ఇతర రాష్ట్రాల గురించి నేను మాట్లాడను' అని అన్నారు.

# పాఠ్యపుస్తకాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకోవాలి: సీపీఐ

**మార్చి 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇంటర్మీడియట్ సెకెండియర్ పాఠ్యపుస్తకాల లీకేజీ అంశంలో గైడ్‌లు ముద్రించే పబ్లిషర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీలకు ఆయన లేఖలు రాశారు. గైడ్‌లు, క్వశ్చన్ బ్యాంకులు, ఇతర స్టడీ మెటీరియల్‌ను విక్రయించే పబ్లిషర్లు ప్రభుత్వ అనుమతి రాకముందే ప్రభుత్వ కంటెంట్‌ను తీసుకుని వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. కాగా వీజీఎస్ పబ్లిషర్స్ నుంచే ఇంటర్మీడియట్ కంటెంట్ లీకైనట్లు ఇంటర్ విద్యాబోర్డు గుర్తించింది.



క్రైం కౌంటర్
సినిమా





## ఆమె హీరోయినా.. అస్సలు వద్దు..!

నటీనటుల వృత్తిలో పాత్రలకు ఎటువంటి పరిమితులు ఉండవు. ఒకే సినిమాలో ఒక హీరోకి హీరోయిన్‌గా నటించిన నటి, మరో చిత్రంలో ఆయనకు సోదరిగానో, తల్లిగానో కనిపించడం మనం తరచుగా చూస్తుంటాం.. మంది హీరోయిన్ ఒకే హీరోకు తల్లిగాఎం , భార్యగా, సోదరిగా నటించిన వారు ఉన్నారు.. ఉదాహరణకు లేడీ సూపర్ స్టార్ నయనతార సైరా చిత్రంలో చిరంజీవి సరసన నటించగా, గాడ్ ఫాదర్ సినిమాలో ఆయనకు చెల్లెలి పాత్రలో కనిపించారు. ఆతర్వాత వచ్చిన మన శంకర వర పరసాద్ గారు సినిమాలో భార్యగా నటించారు. అయితే, కోలీవుడ్ నటుడు విజయ్ సేతుపతి మాత్రం ఒక నటిని తన తదుపరి చిత్రంలో హీరోయిన్‌గా అంగీకరించడానికి నిరాకరించారని మీకు తెలుసా.? దీనికి గల కారణం ఆసక్తికరంగా ఉంది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.? ఎందుకు విజయ్ సేతుపతి ఆమెను హీరోయిన్ గా ఒప్పుకోలేదంటే..ఉప్పెన చిత్రంలో విజయ్ సేతుపతి విలన్‌గా నటించిన విషయం తెలిసిందే.. ఆ సినిమాతోనే విజయ్ సేతుపతి నేరుగా తెలుగులో ఫుల్ లెన్త్ క్యారెక్టర్ చేశారు. అంతకు ముందు సైరా సినిమాలో చిన్న పాత్రలో కనిపించారు. కాగా ఉప్పెన సినిమాలో కృతి శెట్టి విజయ్ సేతుపతి కుమార్తె పాత్రలో కనిపించారు. ఈ చిత్రం తర్వాత, ఒక తమిళ సినిమాకు దర్శకుడు కృతి శెట్టిని హీరోయిన్‌గా ఎంపిక చేసి, సేతుపతికి ఆమె ఫోటో చూపించారట. అయితే, కృతిని చూడగానే సేతుపతి వెంటనే నో చెప్పేశారని తెలిసింది. తాను తన కుమార్తెగా భావించిన వారితో రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాన్ని వివరించిన సేతుపతి, ఉప్పెన చిత్రంలోని క్లైమాక్స్ సన్నివేశం సమయంలో జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు.కృతి శెట్టి ఆ సన్నివేశంలో నటించడానికి చాలా ఇబ్బంది పడుతుంటే, సేతుపతి ఆమెను ఓదార్చారట. తనకు నిజ జీవితంలో అదే వయసున్న కుమార్తె ఉందని, కృతిని కూడా తన కూతురిలాగే భావించాలని చెప్పి ధైర్యం ఇచ్చారట. దీంతో కృతి టెన్షన్ లేకుండా ఆ సన్నివేశాన్ని పూర్తి చేయగలిగిందట. ఆ క్షణం నుంచి, సేతుపతి కృతిని నిజంగానే తన కూతురిలాగే భావించడం ప్రారంభించారని వెల్లడించారు. వృత్తిపరంగా నటీనటులు ఎలాంటి పాత్రలకైనా సిద్ధంగా ఉండాలి అన్నప్పటికీ, వ్యక్తిగత భావోద్వేగాలు కొన్నిసార్లు నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి. తన కూతురిలా భావించిన కృతి శెట్టితో రొమాంటిక్ పాత్రలో నటించడం తన మనస్సాక్షికి విరుద్ధమని సేతుపతి భావించారట. ఈ కారణంతోనే, ఆయన ఆమెను తన చిత్రంలో హీరోయిన్‌గా వద్దని తేల్చి చెప్పేశారు. దాంతో కృతి స్థానంలో వేరొక నటిని ఎంపిక చేశారట. ఎంతైనా విజయ్ సేతుపతి నిజంగా గ్రేట్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



## ఎండాకాలం ఓ గ్లాసు తాగితే రోజంతా బాడీ కూల్ కూల్..

రాగి జావ, లేదా రాగి అంబలి, భారతీయ సంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన, రుచికరమైన.. ఆరోగ్యకరమైన పానీయం. దీనిని తయారు చేయడం చాలా సులువు.. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు అపారమైనవి. రాగులు, లేదా ఫింగర్ మిల్లెట్, పోషకాల గని.. ఇవి ఫైబర్, కాల్షియంకు అద్భుతమైన మూలం.. ఇది ఎముకలను బలంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇంకా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే.. ఎండాకాలంలో రాగి జావ తాగడం చాలా మంచిది. ఎందుకంటే.. రాగి జావ.. శరీరాన్ని చల్లగా ఉంచడంతోపాటు.. ఎన్నో పోషకాలను, శక్తిని అందిస్తుంది.. ఈ పానీయం పిల్లలు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, అన్ని వయసుల వారికి అనువైనదని.. ఎండాకాలంలో రెగ్యులర్‌గా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

వేసవికి అనువైన రాగి జావ తయారీ విధానాన్ని వివరంగా తెలుసుకోండి..

రాగి జావ తయారీకి కావాల్సిన పదార్థాలు: నీరు, రాగి పిండి, మజ్జిగ, ఉప్పు.. వీటిని అవసరానికి అనుగుణంగా తీసుకోవాలి..

రాగి జావ తయారీ విధానం:

ముందుగా, స్టవ్ మీద ఒక గిన్నె పెట్టి, అందులో ఒక గ్లాసు నీటిని పోయాలి. మంటను మీడియం ఫ్లేమ్‌లో పెట్టి, నీళ్లు రోలింగ్ బాయిలింగ్ అయ్యేంత వరకు మరిగించాలి.

నీళ్లు మరిగే లోపు, మరో చిన్న గిన్నెలో ఒక టేబుల్‌స్పూన్ రాగి పిండిని తీసుకోవాలి. రాగులను శుభ్రంగా కడిగి, ఎండబెట్టి, మిల్లు పట్టించుకుంటే మెత్తటి రాగి పిండి తయారవుతుంది. ఈ రాగి పిండిలోకి కొద్దిగా నీటిని చేర్చి, స్పూన్‌తో ఉండలు లేకుండా బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పక్కన పెట్టుకోవాలి.

నీళ్లు మరుగుతున్నప్పుడు, రుచికి సరిపడా కొద్దిగా ఉప్పును చేర్చాలి.

ఇప్పుడు, ముందుగా కలిపి పెట్టుకున్న రాగి పిండి మిశ్రమాన్ని మరుగుతున్న నీటిలోకి నెమ్మదిగా పోస్తూ, గరిటతో నిరంతరం కలుపుతూ ఉండాలి. ఉండలు కట్టకుండా జాగ్రత్త వహించాలి.

మీడియం మంటపై ఐదు నిమిషాల పాటు, ఈ మిశ్రమం చిక్కబడే వరకు మరిగించాలి. చిక్కబడిన తర్వాత, స్టవ్ ఆఫ్ చేయాలి. రాగి జావ చల్లారిన తర్వాత మరింత చిక్కబడుతుంది కాబట్టి, ఇక్కడ ఒక గ్లాసు నీటికి ఒక టేబుల్‌స్పూన్ రాగి పిండి మాత్రమే ఉపయోగించబడింది.

స్టవ్ ఆఫ్ చేసిన తర్వాత, రాగి జావ చల్లారే వరకు గరిటతో తిప్పుతూ ఉండాలి. ఇలా చేయడం వల్ల పైన మీగడ కట్టకుండా, జావ ఏకరీతిగా చల్లబడుతుంది.



రాగి జావ పూర్తిగా చల్లారిన తర్వాత, ఒక కప్పు పెరుగును తీసుకుని, దానిని చిలికి చిక్కటి మజ్జిగను తయారు చేసుకోవాలి.

చల్లారిన రాగి జావలోకి ఈ చిక్కటి మజ్జిగను చేర్చి, పూర్తిగా మిక్స్ చేయాలి. రుచి చూసి, అవసరమైతే మరికొద్దిగా ఉప్పు కలుపుకోవచ్చు.

ఈ అంబలిని పుల్లగా ఇష్టపడేవారు కొద్దిగా పుల్లటి మజ్జిగను ఉపయోగించవచ్చు.

అంతేకాకుండా.. కొంచెం తురుమిన ఉల్లి, పచ్చి మర్చి చేర్చుకోవచ్చు..

ఇప్పుడు, ఈ రాగి జావను గ్లాసులోకి తీసుకుని సర్వ్ చేయాలి.

రాగిజావను ప్లేన్‌గా తాగవచ్చు లేదా కొద్దిగా ఉల్లిపాయ, పచ్చిమిర్చి వంటి వాటితో కలిపి తీసుకోవచ్చు.

రాగి జావ ఆరోగ్య ప్రయోజనాలు:

రాగులలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. ఇది వృద్ధాప్యంలో వచ్చే ఎముకల బలహీనతను నిరోధించడంలో సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ఒక సురక్షితమైన ఆహారం.. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో రోజూ ఒక గ్లాసు రాగి జావ తీసుకోవడం వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండి, శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. ఈ సంప్రదాయ పానీయం అన్ని వయసుల వారికీ ఎంతో ప్రయోజనకరమైనది.

## వేసవిలో చల్లగా.. హాయిగా.. హెల్దీగా.. ఏ డ్రింక్ మిస్ అవ్వకూడదు తెలుసా?



వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, తక్షణ శక్తిని అందించడానికి శ్రావణిస్ కిచెన్ రుచికరమైన, ఆరోగ్యకరమైన పానీయాన్ని అందిస్తుంది. ఈ "సమ్మర్ స్పెషల్ బెస్ట్ హెల్తీ డ్రింక్" చాలా సులభంగా తయారుచేసుకోవచ్చు. దీని రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యం దృష్టిలో చూసినా ఇది చాలా మంచి పానీయం. ఈ పానీయాన్ని తయారుచేయడానికి, ముందుగా స్టవ్‌పై కడాయిని పెట్టి అందులో 1/2 లీటరు పాలను తీసుకోవాలి. పాలు పొంగే వరకు వేడి చేయాలి. పాలు వేడయ్యేలోపు, ఒక గంట ముందు నానబెట్టిన సగ్గుబియ్యాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. సగ్గుబియ్యం నానబెట్టకపోతే, వాటిని ముందుగా నీటిలో బాగా ఉడికించి మిగిలిన ప్రక్రియను కొనసాగించవచ్చు. పాలు పొంగిన తర్వాత, నానబెట్టిన సగ్గుబియ్యాన్ని పాలలో వేసి రెండు మూడు నిమిషాలు ఉడికించాలి. సగ్గుబియ్యం నాని ఉండటం వలన త్వరగా ఉడికిపోతాయి. మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. సగ్గుబియ్యం సాఫ్ట్‌గా మారిన తర్వాత, తదుపరి దశకు వెళ్లవచ్చు.

మంచి రుచి కోసం..

ఈ డ్రింక్‌కు మంచి రుచిని అందించడానికి, మరోపక్కన చిన్న మిక్సీ గిన్నెలో 1/4 కప్పు ఫూల్ మఖానా, మంచి ఫ్లేవర్ కోసం మూడు నాలుగు యాలకులు, నాలుగైదు జీడిపప్పు పలుకులను తీసుకోవాలి. ఒకవేళ ఫూల్ మఖానా అందుబాటులో లేకపోతే, వాటికి బదులుగా అదనపు జీడిపప్పును ఉపయోగించవచ్చు. ఈ పదార్థాలను మెత్తని పొడిలా గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి.

సగ్గుబియ్యం చక్కగా ఉడికిన తర్వాత, అందులో రుచికి సరిపడా చక్కెరను (సుమారు 4 టేబుల్ స్పూన్లు) కలపాలి. స్వీట్ తక్కువగా ఇష్టపడేవారు 3 టేబుల్ స్పూన్లు తీసుకోవచ్చు. ఆ తర్వాత, ముందుగా గ్రైండ్ చేసి పెట్టుకున్న ఫూల్ మఖానా, యాలకులు, జీడిపప్పు పొడిని వేసి ముద్దలు కట్టకుండా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మధ్యమధ్యలో కలుపుతూ మూడు నాలుగు నిమిషాలు ఉడికించాలి. ఈ సమయంలో డ్రింక్ కాస్త చిక్కబడుతుంది. పదార్థాలన్నీ చక్కగా ఉడుకుతాయి. మూడు నాలుగు నిమిషాల తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. చల్ల చల్లగా తాగాలనుకుంటే, పూర్తిగా చల్లారిన తర్వాత ఒక అరగంట నుండి గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి.

హెల్దీ డ్రింక్ కోసం..

పూర్తిగా చల్లారిన తర్వాత, పాల మిశ్రమం కాస్త చిక్కగా, క్రీమీగా మారుతుంది. పండ్లు ఇష్టపడనివారు ఈ మిశ్రమాన్ని అలాగే తాగినా రుచికరంగా ఉంటుంది. అయితే, మరింత రుచి, పోషకాల కోసం, డ్రింక్‌లో కొన్ని తాజా పండ్లు, డ్రై నట్స్ కలుపుకోవచ్చు. 1/4 కప్పు దానిమ్మపండు గింజలు, 1/2 కప్పు కర్బూజ పండు ముక్కలు, 1/4 కప్పు గ్రేప్స్ ముక్కలు తీసుకోవచ్చు. అరటిపండు, ఆపిల్, పుచ్చకాయ వంటి ఇతర పండ్లను కూడా చేర్చవచ్చు. వీటితో పాటు, ఒక టేబుల్ స్పూన్ సన్నగా కట్ చేసిన కాజు ముక్కలు, ఒక టేబుల్ స్పూన్ పాంప్కిన్ సీడ్స్, నల్ల ద్రాక్షలను కూడా కలుపుకోవాలి.

ఈ పదార్థాలన్నింటినీ పాల మిశ్రమంలో వేసి బాగా కలిపితే, టేస్టీగా, కలర్‌ఫుల్‌గా, ఆరోగ్యకరమైన ఫ్రూట్ డ్రింక్ సిద్ధంగా ఉంటుంది. వేసవిలో తప్పకుండా ప్రయత్నించవలసిన ఈ పానీయం శరీరాన్ని చల్లబరచడమే కాకుండా, పోషకాలను కూడా అందిస్తుంది. శ్రావణిస్ కిచెన్ నుంచి ఈ రెసిపీని ప్రయత్నించి, వేసవి తాపాన్ని తగ్గించుకోండి.

## ఎస్ఆర్‌హెచ్ ఓటమికి కారణం అదే!: ఇర్ఫాన్ పఠాన్

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 సందడి మొదలైంది. తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లలో ఇషాన్ కిషన్(80) పోరాడినా జట్టుకు ఓటమి తప్పలేదు. బ్యాటింగ్ లైనప్ బలంగా ఉన్నప్పటికీ బౌలింగ్ విభాగంలో హైదరాబాద్ జట్టు తేలిపోయింది. ఈ ఓటమిపై టీమిండియా మాజీ ప్లేయర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. జట్టు పరాజయానికి గల కారణాలను వెల్లడించాడు. 'ఆరంభంలోనే వికెట్లు కోల్పోతే ఆటపై ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు ప్లేయర్లు మరింత బాధ్యతగా ఆడాల్సి ఉంటుంది. కానీ ఎస్ఆర్‌హెచ్ జట్టు అలా చేయలేకపోయింది. ముఖ్యంగా పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోవడం జట్టు ఓటమి కారణమైంది. డఫీ బౌలింగ్‌లో టాపార్డర్ కుప్పకూలిపోయింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి స్వల్ప వ్యవధిలోనే ఔటవ్వడంతో మిడిలార్డర్ బ్యాటర్లపై ఒత్తిడి పడింది. వారు పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును గాడిలో పెట్టేందుకు ప్రయత్నించారు. కానీ వేగంగా పరుగులు రాబట్టలేకపోయారు. ఇషాన్ కిషన్ అద్భుతంగానే రాణించాడు. 200 స్కోర్ అయినా దాటగలిగిందంటే అనికేత్ వర్మ, ఇషాన్ పోరాటం వల్లే! కానీ ఆ స్కోర్ కూడా చిన్నస్వామి స్టేడియం పిచ్‌పై సరిపోలేదు' అని ఇర్ఫాన్ పఠాన్ వెల్లడించాడు.

తేలిపోయారు.. హైదరాబాద్ బౌలింగ్ విభాగంపై పఠాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'ఎస్ఆర్‌హెచ్ బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. కీలక దశల్లో నియంత్రణ కోల్పోయారు. కెప్టెన్‌గా ఇషాన్ కిషన్‌కు ఇది మొదటి మ్యాచ్ కావడంతో ఒత్తిడి సహజం. కానీ హైదరాబాద్ బౌలర్లను ఆర్సీబీ బ్యాటర్లు ఉతికి ఆరేశారు. విజయం సాధించాలంటే ముందుగా పవర్ ప్లేను సమర్థంగా నిర్వహించాలి. బ్యాటింగ్‌లో అయినా, బౌలింగ్‌లోనైనా పవర్ ప్లేనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేస్తుంది. ఆ ఆరు ఓవర్లు అత్యంత కీలకం. అదే జట్టు విజయానికి మార్గం' అని పఠాన్ సూచించాడు.




ఇదిలా ఉండగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తదుపరి మ్యాచ్‌ను ఏప్రిల్ 5న హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In